# అన్నదాతలకు బీఆర్ఎస్ సర్కారు అండ



ఖిలావరంగల్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

- రైతు సంక్షేమానికి పథకాల అమలు
- పంట నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా
- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ఖిలావరంగల్, అక్టోబర్ 8: వడగండ్ల వాన కారణంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉండి భరోసా ఇచ్చారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఈ ఏడాదిమార్చిలో కురిసిన అకాల వడగండ్ల వాన కారణంగా నష్టపోయిన రైతులకు ఆదివారం ఖిలావరంగల్‌లోని ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్నివేళల అండగా ఉండే సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతులు గొప్పగా జీవిస్తున్నారని, నాడు ఎక్కడ చూసినా ఎండిన బీల్లే కనిపించేవని అన్నారు. రైతుల సంక్షేమ పథకాలతో తెలంగాణ అన్నపూర్ణగా మారిందన్నారు. కేసీఆర్ పెద్ద మనసుతో రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్నారన్నారు. అకాల వర్షాలు పడి రైతులు పంట నష్టపోతే వారికి ఆదుకోవాలని పంట నష్ట పరిహారం కూడా అందించడం జరిగిందన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి రైతు గర్వంగా జీవిస్తున్నారన్నారు. మూడు గంటల కరెంటు చాలన్న పార్టీలను తరిమి కెట్టాలన్నారు. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న సీఎం కేసీఆర్ వెంట అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో విజ్ఞాన్, కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, మాజీ కార్పొరేటర్లు బైరబోయిన దామోదర్‌యాదవ్, కేడల పద్మ, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేష్, ఏయూ చంద్రకాంత్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### గుడిసెవాసుల్లో పట్టా నందం

కరీమాబాద్: ఏళ్ల తరబడిగా గుడిసెలు వేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం పట్టాలను అందజేస్తున్నది. ఆదివారం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ డివిజన్ పరిధిలోని గుడిసెవాసులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా పల్లం పద్మ మాట్లాడుతూ గుడిసెవాసులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలన్నారు. దీంతో గుడిసెవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, బీఆర్ఎస్ నాయకులు, గుడిసెవాసులు పాల్గొన్నారు.



కరీమాబాద్: గుడిసెవాసులకు పట్టాలు అందజేస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ



ఎల్‌బీనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చిత్రంలో కార్పొరేటర్ పుర్ఖాన్

## దశలవారీగా మౌలిక వసతుల కల్పన

- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- ఎల్ బీనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పోచమ్మమైదాన్, అక్టోబర్ 8: వరంగల్ 21వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. డివిజన్‌లోని ఎల్‌బీనగర్‌లో రూ. కోటితో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలకనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్, డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు. అలాగే, డివిజన్‌లోని క్రిస్టల్ గార్డెన్‌లో బతుకమ్మ చీరెలను కార్పొరేటర్ పంపిణీ చేశారు. అలాగే, వరంగల్ నర్సంపేటరోడ్డులోని దళిత శ్మశాన వాటికలో అభివృద్ధి పనులను కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ ప్రారంభించారు. శ్మశాన వాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే నరేందర్ సహకారంతో రూ. 15 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్మశాన వాటిక అధ్యక్షుడు జన్ను స్కైలాబ్, ప్రధాన కార్యదర్శి జన్ను విల్సన్, నాయకులు జన్ను ప్రమోద్, జన్ను రాజ్‌పాల్, జన్ను భాస్కర్, వేల్పుగొండ రాజు, యాకయ్య, సిలువేరు దుర్గప్రసాద్, కొమ్ము ప్రభాకర్, పోలెపాక శ్రీనివాస్, జన్ను రవి, జన్ను కరుణాకర్, మేకల సుగుణాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుండు పూర్ణచందర్

### రంగశాయిపేటలో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

కరీమాబాద్, అక్టోబర్ 8: రంగశాయిపేటలోని మహంకాళీగుడి ఆవరణలో రావణవధను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ అన్నారు. ఈ మేరకు రంగశాయిపేటలో ఆదివారం దసరా ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ఈ ఏడాది కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో దసరా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ముఖ్య సలహాదారులు ముత్తినేని రామ్మూర్తి, మండల లక్ష్మయ్య, రామకృష్ణప్రసాద్, పోతు దర్శనం, చిమ్మి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, వలుపదాసు రాజశేఖర్, కోట శ్రీధర్, కార్యదర్శులు పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, కార్యవర్గ సభ్యులు పాకాల రాజేందర్, ఎలుగు అశోక్, కత్తెరపల్లి వేణు, గుండు నవీన్‌కుమార్, వెంకటేశ్వర్లు, రఘు పాల్గొన్నారు.

### భోగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల ప్రమాణస్వీకారం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 8: మట్టెవాడలోని భోగేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ధర్మకర్తలుగా తేనె ఉజ్వల, ఇట్టా రమేశ్, జూలూరు పున్నారావు, మైస మొగిలి, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా తనుగుల అనిల్‌శర్మ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకుడు జి.సంజీవరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి వై.రత్నాకర్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి దాచెపల్లి సీతారం, చాగంటి కిరణ్ పాల్గొన్నారు.

### రెడ్డి సంఘం మండల నూతన కార్యవర్గం

దుగ్గొండి, అక్టోబర్ 8: రెడ్డి సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చల్లా నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోమండ్ల రమణారెడ్డి, కోశాధికారిగా తోకల వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా బొమ్మినేని సుధాకర్‌రెడ్డి, దోనపాటి జనార్దన్‌రెడ్డి, చిట్టిరెడ్డి నరేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గోగుల శ్రీనివాస్‌రెడ్డి, పుచ్చకాయల వీరారెడ్డి, చల్లా సంజీవరెడ్డితోపాటు 19 సభ్యులు ఎన్నికయారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బోదె ప్రబాకర్‌రెడ్డి, ఎడ్ల సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రేవూరి రవీందర్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రమానం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

## పద్మనగర్‌లో రావణవధ స్థల పరిశీలన



రావణవధకు స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

కాశీబుగ్గ, అక్టోబర్ 8: కాశీబుగ్గ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలో రావణవధ స్థలాన్ని ఆదివారం కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై చర్చించారు. అలాగే, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, ఓని స్వర్ణలతా భాస్కర్, మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, దసరా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి గుల్లపెల్లి రాజ్‌కుమార్, ఆర్టీఏ సభ్యులు గోరంటల మనోహర్, మాజీ కార్పొరేటర్ బొట్ల సదానందం, ఉత్సవ సమితి కోశాధికారులు గుత్తికొండ నవీన్, ఓంప్రకాశ్ కోలారియా, కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి



స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 8: యువత అన్ని రంగాల్లో రాణించాలని ముత్యాలమ్మతండా సర్పంచ్ భూక్యా సైద, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నునావత్ శ్రీనివాస్ సూచించారు. ప్రభుత్వం అందించిన స్పోర్ట్స్ కిట్లను తండాలో ఆదివారం యువకులకు పంపిణీ చేశారు. అలాగే, లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ కిట్లను యువకులు వినియోగించుకోవాలని సూచించారు. గృహలక్ష్మీ పథకంతో నిరుపేదల సొంతింటి కల నెరవేరనుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు నీల, భీమ్లా, పద్మ, జ్యోతి, ఈరు, శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

నర్సంపేట, అక్టోబర్ 8: విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. పట్టణంలో సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ సదస్సును ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. 150 ఏళ్ల క్రితం మహాత్మా జ్యోతీబా పూలే, సావిత్రీబాయి పూలే అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యావేత్త జీజుల సాగర్, లీడ్ గ్రంథాలయ ఉద్యమకర్త రవికుమార్, సామాజిక కార్యకర్త రఘుపతి, వాసు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ వెంకటనారాయణ



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గిర్మాజీపేట, అక్టోబర్ 8: వరంగల్ జేపీఎన్‌రోడ్డులోని మహబూబియా ఉన్నత పాఠశాలలో ఆదివారం 1997–98 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న సందర్భంగా బాల్యమిత్రులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నల్లెల అరుణ్, పి విజయ్‌కుమార్‌తోపాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 8: మహేశ్వరం గ్రామానికి చెందిన బండి మానస ఇటీవల పాముకాటుతో మృతి చెందగా, వరంగల్ కూరగాయల మార్కెట్ సొసైటీ బాధ్యులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో వరంగల్ కూరగాయల మార్కెట్ సొసైటీ బాధ్యులు బిట్ల కృష్ణ, మహ్మద్ అలీ, రాజశేఖర్, రాయిశెట్టి శ్రీను, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

### ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 8: సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ఆత్మగౌరవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ముదిరాజ్ కులస్తులు భారీగా తరలివెళ్లారు. సర్వాపురం, కమ్మపల్లి గ్రామాల్లో ముదిరాజ్ సంఘం మండల బాధ్యులు శ్రీనివాస్, రమేశ్, జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తులు సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం బాధ్యులు సాంబయ్య, సారంగం, రమేశ్, శ్రీను, సంపత్, సుమన్, సమ్మయ్య, రాజ్‌కుమార్, కుమారస్వామి, శోభన్, సోమయ్య, లక్ష్మణ్, రవి, రాజు, అక్షిత్, హేమంత్ పాల్గొన్నారు.

### రెడ్డి కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ

నర్సంపేట, అక్టోబర్ 8: పట్టణంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆధ్వర్యంలో రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. అనంతరం రెడ్డి పరపతి సంఘం అధ్యక్షురాలు, కార్యవర్గ సభ్యులు అతిథులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, కౌన్సిలర్లు గందె రజితా చంద్రమౌళి, రాయుడి కీర్తి–దుష్యంత్ రెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు నల్లా మనోహర్‌రెడ్డి, జయపాల్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.